మాతృప్రేమ

రచన:
కె. చంద్రశేఖర్,
వంగూరు గోపాలకృష్ణమూర్తి

"దుర్మార్గుడవు చంద్రం! చనిపోయినవారు తిరిగివస్తారా ఏడిస్తే మాత్రం? పోయినవారితో మనంపోగలమా?.... మహాలక్ష్మిలా ఉండేది పెళ్ళి.... ఇరువదేళ్ళకే నూరేళ్ళూ నిండాయి పాపం! అభాగ్యవంతుడు అన్నికష్టాలు మంచివాళ్ళకే యిస్తాడు. నామాట విను.... వాయనా! పెదవాణి నీ శుభం కోరి చెప్తున్నా. మరో పెళ్ళి చేసుకోవీకింకా పట్టుమని వాతకేళ్ళు గూడా లేవు. ఇంతలో యింత వైరాగ్యమేతే ఎలా? నీకోసమని కాకపోయినా నోరు లేని పసికందుని చూసైనా నామాట వినునాయనా"

"నాన్నా! యిటువంటి సలహా యేనా నాకివ్వటం మీకు? మీకు మీ కుమారుని శ్రేయస్సు నూ, మళాన్నీ మనసులో వుంచుకొని మాట్లాడుతున్నారు, కాని సంవత్సరైనా నిండని అపసికందు విషయమై ఆలోచించినారా? తల్లిప్రేమ లేకుండా ఏతీవీ ఈ ప్రపంచంలో బ్రతుకలేదు అనిచెప్పి తలి నిరయురాలితే, నాబిడ్డ గతేం కావాలి? ఆ విషయం మీరు మనసులోనైనా ఆలోచించారా? దుఃఖాశ్రువులతో జీర పోయిన గొంతుకతో అర్థించాడు చంద్రం.

"హుఁ.... అడవారి హృదయం నీవర్థం చేసుకోలేదు నాయనా! అందరు కర్కోటకులగు హృదయరహితులుగ వుంటారను కున్నావా! సవతి తలు లెంతమంది తమ సవతులబిడ్డలను తమ బిడ్డలుగ భావించి ప్రేమించలేదు? స్త్రీల హృదయాలు మృదు కుసుమాలచాలి మెత్తనివి. వారి హృదయాలనుండి సుధారసం అవిరళధారగా స్రవిస్తూ, అందులో సమస్త లోకాన్ని ముంచెత్తుతూ వుంటుంది. నామాట విను. నీ బిడ్డకెలాటి హానీ కలగదు. అంతగా పరిసితులు విషమిస్తే వాణ్ణి మాదగ్గర వుంచుకుంటాం. మీ అమ్మ కూడా సంతోషిస్తుంది. బాగ ఆలోచించు చంద్రం" అన్నాడు వెంకట్రామయ్య అను వయంగా.

"నాన్నా! నన్ను క్షమించు కమలకు ద్రోహంచెయ్యలేను కమలతోనే నా ఉద్యోగాలన్నీ వశించి పోయాయి. నేను రెండో పెళ్ళి చేసుకోలేను మీరు అన్నీ తెలిసినవారు. రెండో పెళ్ళి మీకు కూడా అనుభవమున్నవారు."

"అనుభవమున్నది గనుకనే చెబుతున్నాను. కాంతా కనకాలపై మోహం మహాబుమలకి తప్పలేదు. అటువంటప్పుడు సామాన్యులమైన మనమెక్కడా? వేణేతులా జీవితం వాళవం చేసుకోలోకు నరే. నీ చెప్పాలనుకొన్నది చెప్పాను బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి రా నీకు చెప్పాల్సినదే మున్నది?" అని వెంకట్రామయ్య వెళ్ళిపోయాడు.

కమల చనిపోయి అప్పటికే ఒక నెల అయిపోయింది, చంద్రాన్ని ఓదార్చడానికివచ్చిన బంధువులంతా వెళ్ళిపోయారు. ఒక్క కన్యలుండేవారు, తప్ప అందరికీ తమ కుమారైను చంద్రం చేసుకోవాలని తహతహ ఏదో ఒక సాకుతో తమ పిల్లలను చంద్రం కంట్లో బడాలాని, అతని వద్దకు పంపించే వారితో తమ అమ్మాయిల గొప్పతనాన్ని అతని వద్ద చెవిపిల్లు గటుకొని పోరేవారితో చంద్రం విసిగి పోయేవాడు. ఇంట్లో వుంటే యిచ్చగించేదికాదు.

ఒకవాడు చంద్రం రోజులాగే పాయంత్రం గోదావరి ఒడ్డుకు షికారు వెళ్ళాడు దారి పొడుగునా తన జీవితం గురించి ఆలోచించసాగాడు. తన జీవితమంతా యిలా నిస్సారంగా గడిచి పోవలసిందేనా? తన జీవితం జీవకళ ఉట్టిపడుతుండగా తరిగి నుభనుమాలతో వికసించదా? ఏందుకు వికసించదు? తను ఊ! అన్నాడంటే ఈ క్షణమే తన జీవితగతి మారిపోతుంది ఛీ! తనకిరోజు ఇట్లాంటి ఆలోచనలు వస్తున్నదేమి? తను కమలకు ద్రోహం చేస్తున్నాడా? అంతర్మథ సంఘర్షణలో కొట్టి మీటాడుతూ గోదావరి గట్టుకు చేరుకున్నాడు చంద్రం. ఆ ప్రకృతి దృశ్యాలు చూసూ ఇనుకలో కూర్చున్నాడు. నీళ్ళలో దూరంగా రెండు బోట్లు ఒకదాని దగ్గరకు మరొకటి రావాలని ప్రయత్నిస్తున్నాయి అలలు తన జీవితంలాగా ముందు మిడిసిపాటుగా ఎత్తుగాలేచి గట్టున తను అస్తిత్వాన్ని కోల్పోతున్నాయి సూర్య చంద్రులు ఒక్కసారి ఎదురెదురుగా నిలబడ్డారు, ఎన్నాళ్ళకో కలుసుకున్న ప్రియసఖి ప్రియులా. మనకున్నమధుర క్షణాలు బహు కొదివి సుమా!' అన్నట్లుగా భారంగా దుఃఖంతో వాపోతూన్నట్లున్నారు. నదిలో నీరంతా రాగరంజితమయింది. అనేక జంటలు నదీ తీరానికి వస్తున్నాయి. చంద్రానికి తను కమలతో గడిపిన మధుర క్షణాలు జ్ఞప్తికి వచ్చాయి, తండ్రి మాటలు ఇంకా చెవులో గింగురు మంటున్నాయి. "కాంతాకనకాల వ్యామోహం గొప్ప ఋషులకే తప్పలేదట. అటువంటప్పుడు మనలాటి తుచ్ఛుల మాటేముంది? చంద్రం! నీ వేణేతులా నీ జీవితం నాశనం చేసుకోకు", తండ్రి మాటలోని సత్యం ఇప్పుడిప్పుడే బోధపడ్తోంది కాని ఒక మూల హృదయంలో 'బాబు' విషయం కడుక్కోలేకపోతోంది తను వివాహం చేసుకుంటే ఆ రాబోయే అవిటి 'బాబు' ను సరిగా చూడకలేతో?.... నాకంతో చాలు." అన్నాడు చంద్రం భారంగా.

"సరే అలాగేరా! నీ వొప్పుకున్నావు. అదే వదివేలు త్వరలోనే శుభముహూర్తం నిశ్చయించేస్తా. అంతా భగవదేచ్ఛ. సరేయికపోయి పడుకో".

చంద్రం వెళ్ళిపోయాడు. 'ఇంతలోనే అతని రెండవ భార్య సుందరమ్మ తలుపు చాటునుంచి లోనికి వచ్చింది. "ఏమండీ! కట్నం ఏమీ తీసుకోమన్నారేమిటి అతనితో?"

వెంకట్రామయ్య ముసిముసి నవ్వు నవ్వుతూ, "వాడొక పిచ్చివాడు వీడు అన్నీ వాడు చెప్పిన ప్రకారం జరిగేటట్లయితే మరి మనం బ్రతకగల్గిన అవసరక లేదు. నిజేపంగా 4 వేల రూపాయలు వస్తుండే కాలు దన్నేంతట, ముర్ఖున్నా నేను? వాటి ముందరలా చెప్పాను గాని లోపాయికారిగా వాడికి తెలియకుండా తీసుకుంటే సరిపోతుంది" అన్నాడు వెంకట్రామయ్య పక్కమీద వాలుతూ సుందరమ్మగూడా అనుతికొన్న పథ్యం నెరవేర్తున్నందుకు మురిసిపోతూ నిద్రపోయింది.

* * *

వదిహేను దినాలు గడిచాయి

చంద్రం యిల్లు అరోజు కళకళలాడుతోంది గృహలక్ష్మిని పోగొట్టుకొని దిగాలు పడివున్న ఆ గృహం నూతన గృహలక్ష్మికిస్వాగతమిచ్చేందుకు అనేక రంగులగా అలంకరించుకొంటోంది ఇంట్లో నుంగళవాద్యాలు మారు మ్రోగుతున్నాయి. చంద్రం వివాహం అరోజు బాబు ఆ దినం ఎక్కువగవిశ్రమించు మంట్యళావాద్యాల కంటే పీడిస్తోంది తను వివాహం చేసుకుంటే ఆ రాబోయే అవిటి 'బాబు' ను సరిగా చూడకలేతో!.... శుభముహూర్తాన చంద్రం. అన్న వచ్చింది. చంద్రానికి అతురత ఎక్కువయింది డాక్టరుని పిలిచి మందిప్పించాడు

"డాక్టరుగారూ! త్వరలోనే నయమౌతుందంటారా?" అని అడిగాడు చంద్రం జీరపోయిన గొంతుతో

"చెప్పలేనండీ! అయినా మీరు మాత్రం మీ జాగ్రత్తలో వుండండి ఈ రాత్రి గడిస్తే చెరి పరవాలేదు" అన్నాడు డాక్టర్.

చంద్రం, బాబు ప్రక్కన అక్కడ మానుకొని కూచున్నాడు. గంట గంటకు డాక్టరిచ్చిన మందిస్తున్నాడు 11 గంటలకు బాబు ప్రలాపనలు మరీఎక్కువయినాయి "అమ్మా నన్ను కొత్తదమ్మా! నన్ను కొత్తదమ్మా" అమ్మా! అని అరుస్తున్నాడు చంద్రం కండువాతో కళ్ళు తుడుచుకొన్నాడు. బాబు చెయ్యిపట్టి చూచాడు శరీరం అంతా చల్లగా అయిపోయింది చంద్రంలోని అతురత మరీ ఎక్కువగా సాగింది 'బాబూ' అని పిలిచాడు ఫలితంశూన్యం. చంద్రాన్ని ఎందుకో అర్థంలేనినందేహం పీడించసాగింది

దోమతెర తొలగించి పడుపుపై పచ్చళ్ళిచి యున్న అన్నపూర్ణతో "అన్నపూర్ణా! బాబును జాగ్రత్తగా చూస్తోండు ఇప్పుడే వెళ్ళి డాక్టరును పిలుచుకొని వస్తా" అన్నాడు

అన్నపూర్ణ వినుగా అటువైపుకు తిరిగి, "పోనిదురూ! నాకు నిద్ర ముంచుకొస్తూంది. జ్వరం తెగ్గిస్తోతుం దిలే. మీరూ పడుకోండి" అన్నది చంద్రం నిశ్శబ్దుడై నిలబడి బాయ్యాడు!! తల్లి! అవును ఈమెగూడ తల్లే, కాని.....కాని బాబుకు మాత్రం కాదు ఇది స్త్రీకాదు మాతృప్రేమ స్వరూపిణిగాదు నారీపిశాచి, దీని హృదయం ప్రేమ సుధారస మయం కాదు కఠినగండశిలామయం చంద్రం దుఃఖంతో బాబు వైపు చూశాడు బాబు శరీరం కట్టెలాగా అయిపోయింది. కాని నోరు మాత్రం ఇంకా 'అమ్మా' అని పిలుస్తున్నట్లు తతమకొని ఉంది 'బాబూ' అని ఒక గావు కేకపెట్టాడు చంద్రం.

అంతే! నిద్ర-ఆ పీడకల తెగిపోయింది చంద్రం లేచాడు. ఆశ్చర్యం! అరె! తనెక్కడున్నాడు?.... బాబెక్కడ? ఇది కలా నిజమా అని గిలుకొని చూచాడు చంద్రం. నొప్పి పుట్టింది. నిజమే! అంతా గాఢాంధకారం. కన్నుపొడుచుకున్నా కానరాని కటిక చీకటి! అబ్బ ఎంత భయంకరమైన కల? అయితే అవన్నీ జరగలేదన్న మాట! ప్రకృతిలో నిశ్శబ్దంగా వుంది. గోదావరి నీటి అలల శబ్దమాత్రం వినవస్తోంది.

అవును! తను, తన అందాల ప్రేయసి కమలకి ద్రోహం చేయాలను కున్నాడే! అయ్యో! ఎంత పొరబాటు చేశాడు? చంద్రానికి కమల చెప్పిన ఆఖరి మాటలు విజ్ఞప్తికి వచ్చాయి 'ఏమండీ! నేనెటా గూ బ్రతుకను. మనం అనుభవించిన దాంపత్య సుఖాల ఫలం, మన బాబును మనసులో వుంచుకోండి. వాడికి ఎటాంటి కష్టము రానీయకండి ఈ దీనురాలి మాత్రం జ్ఞప్తి వుంచుకోండి. ఇంకోసారి ప్రయాణం చెయ్యండి బాబుకు నరతి తల్లుల కష్టాలు తీరుతంత చూస్తానని ప్రమాణం చెయ్యండి"

చంద్రానికి కన్నీళ్ళు కాలువలు గటాయి "కమలా! నన్ను క్షమించవూ! నీకి ద్రోహం చేయాలనుకున్నా! కాని దేవతా మూర్తిలా నీవు నాకన్నుతెరిచావు నేను అజన్మాంతం ఇక వివాహం చేసుకోను బాబును నా ప్రాణంగా చూచుకుంటా నన్ను క్షమించు కమలా!" అని భోరుమని ఏడుస్తూ చంద్రం యిను కలో వాలిపోయాడు

తెలవారి తప్పుకొని లేచివిలబడ్డాడు చంద్రం అప్పటికే ఉదయిస్తున్న దివాకరుడు చంద్రాన్ని అతనిజీవితం సంపూర్ణత్వాన్ని దీవిస్తున్నట్లుగా కిరణజాలాన్ని చంద్రంపై ప్రసరింపజేశాడు చంద్రం ఇంటివైపు నడకసాగించాడు. అతని ముఖంలో యిప్పుడు నిరంతర కర్తవ్యదీక్ష గాంభీర్యం వైరాగ్యం అన్నీ ప్రస్ఫుటంగా అవుపిస్తున్నాయి. గోదావరీ నదిమధ్యన నిశ్శబ్ద మనస్సుతో ఇంటివైపు నడువసాగాడు చంద్రం!!

సోవియట్ రష్యాలో ప్రాథమికోపాధ్యాయులు

మట్రోసజొనోవ్

సోవియట్ యూనియన్‌లో 1 900 000 పాఠశాలోపాధ్యాయులు వున్నారు వారిలో సగంమంది గ్రామీణుల సాంస్కృతిక ప్రమాణాలను ఉన్నతం చెయ్యడంలో ముఖ్యపాత్ర వహిస్తూ, గ్రామపాఠశాలల్లో బోధిస్తున్నారు.

సోవియట్ కాలంలో గ్రామంలో బాలామార్పులొచ్చాయి నిరక్షరాస్యత పూర్తిగా నిర్మూలింపబడ్డది పట్టణవాసులకువలెనే వ్యవసాయదారులు కూడా చదువుకుంటున్నారు. సోవియట్ పిలలందరికి 8 సంవత్సరాలు చదువు తప్పనిసరి పథకం ఉరికి హైయ్యర్ ఎడ్యుకేషన్ ప్రతివారికి అందుబాటులో వుంది

గ్రామ ఉపాధ్యాయుల కృషివల్ల సోవియట్ ప్రభుత్వానికి బాలప్రశంసాభావము వుంది ఎలాగ ఉపాధ్యాయులకు సోవియట్ యూనియన్ బిరుదులూ పతకాలుఅలంకరించాయి "ప్రతిభవంతుడైన ఉపాధ్యాయుడు" అనే బిరుదు బాలమంది పొందారు యు. యస్ యస్ ఆర్. సుప్రీమ్ సోవియట్‌కు ప్రతినిధులుగా బాలమంది గ్రామీణ ఉపాధ్యాయులు ఎన్నుకోబడారు శ్రామిక ప్రజల గ్రామ జిల్లా, నగర ప్రాంతీయ మండల తదితర శ్రామిక ప్రజా ప్రతినిధుల సోవియట్‌కు గ్రామీణ ఉపాధ్యాయులనేకులు ఎన్నికైనారు

అనేక లాభాలు

గ్రామీణపాఠశాలల ఉపాధ్యాయుల సంక్షేమంపట్ల సోవియట్ ప్రభుత్వం విశేష శ్రద్ధ వహిస్తుంది ఉపాధ్యాయులకు అధిక సౌకర్యాలు కల్పించింది వారు నివసించేందుకు యిళ్ళు ఇస్తుంది స్వంత యిళ్ళు నిర్మించుకోదలచిన వారికి ఉచితంగా యిళ్ళ స్థలం కేటాయిస్తుంది దీర్ఘకాల ఋణాలు, గృహనిర్మాణ సామగ్రులు యిస్తుంది ఇటువంటి సౌకర్యం వుంది గనుకనే సోవియట్ గ్రామీణ పాఠశాల ఉపాధ్యాయులలో బాలమందికి సర్వాంగ సుందరమైన స్వంత యిళ్ళు వున్నాయి వాటిలో కూరగాయల తోటలు, పండ్ల తోటలు కూడా వుంటాయి

విద్యా శాఖోద్యోగుల కార్మిక సంఘం తన సభ్యుల నుండి పెద మొత్తం ఉపాధ్యాయులు. వారి పిలలకి ఖర్చు పెడుతుంది వారి కొరకు విశ్రాంతి గృహాలు, ఆరోగ్య నివాసాలలో సవతి సౌకర్యాలు వేసవి విడుదులు తదితర సౌకర్యాలు కల్పించబడుతున్నాయి గ్రామీణ ఉపాధ్యాయుల సాంస్కృతిక కార్మికక్రమాలకు కూడా చాల మొత్తం ఖర్చుచేస్తుంటారు.

ఆదర్శ పాఠశాల

మాస్కో దగ్గరలో చొబోతోవోలో వున్న సెకండరీ పాఠశాలను చూచాము అక్కడ 700 మంది బాలబాలికలు చదువుతున్నారు ఈ పాఠశాలలో 40 మంది ఉపాధ్యాయులున్నారు. ఇక్కడ ఒక ప్రత్యేకమైన విద్యా విధానముంది, వివిధ రోజాను మేము కలుసుకొని సంభాషించాము తన జీవితం గురించి ఆమె ఇలా చెప్పింది

"చోబోతోవా పాఠశాలలో 15 సంవత్సరాలకు పైగా రష్యన్ భాష, సాహిత్యం బోధిస్తున్నాను, స్థానిక వారా పత్రికా కార్యాలయంలో నా భర్త సంపాదకీయ విభాగంలో పని చేస్తున్నారు. నాకు ఇద్దరు కుమారులు పెదవాడు 7వ తరగతి, చిన్నవాడు రెండవతరతి చదువుతున్నారు. అదాయం నెలకు నాకు 100 రూబుళ్ళకు పైగా వస్తుంది నా భర్తకు 200 రూబుళ్ళు వస్తుంది. మా అవసరాలు తీర్చుకోడానికి ఇది పుష్కలంగా సరిపోతుంది యుద్ధానంతరం మేము స్వంత యిలు కట్టుకోవాలను కున్నాము సామిక సోవియట్‌నుండి ఉచితంగా యిళ్ళ సలం యిచ్చింది పైగా 10 సంవత్సరాలలో తీర్చవలసిన అప్పుకూడా ప్రభుత్వం నుండి లభించింది మేము యిలు కట్టుకుని చుట్టూ మంచి తోట పెంచుకున్నాము. అప్పు కూడా తీర్చివేశాము.

"మా యింటో వాలుగు గదులున్నాయి పిలలకొకగది. మా పడకగది, చదువుకొనేగది మరొకగది ఒక పెద్ద వంటగది వుంది. మా యిలు గడువుకోడానికి, మాకు అవసరమైన బట్టలు తదితర అవసర వస్తువులు కొనడానికి మా అదాయం సరిపోతుంది పత్రికలు, పుస్తకాలు తెప్పించుకోడానికి, సినిమాలు, నాటకాలు చూడడానికి. కూడా సరిపోతుంది. పాలు పండ్లు. కూరలు, పంచదార, రొట్టె మొదలైనవిగాక. నెలకు 12-15 కిలోగ్రాముల మాంసం, 6-8 కిలోగ్రాముల వెన్నకూడా కొంటాము.

"మా యింట్లోని గ్రంథాలయంలో 1000కి పైగా పుస్తకాలున్నాయి అందులో పుష్కిన్ లెర్మాన్‌టోవ్ గోగోల్ టాల్‌స్టాయ్, చెకోవ్, తుర్గనేవ్, పెక్సోవ్, గోర్కీ, మయకోవ్‌స్కీ, షోలోఖోవ్, పాసిపియోరోవ్, కడయేవ్, ఒస్త్రోవ్‌స్కీ మొదలైన ప్రఖ్యాత సోవియట్ రచయితల గ్రంథాలన్నీ వున్నాయి ఇవిగాక షేక్స్‌పియర్ గ్రోథ్, పిలర్, హీనే, హ్యూగో, రవీంద్రనాథటాగూర్ జోలా లండన్ పెర్సాంకెజ్, బాల్జక్, మొపాసా, మార్క్‌ట్వైన్, జాల్స్‌వెర్స్ తదితర ప్రఖ్యాత విదేశ రచయితల రచనలు కూడా చాలా వున్నాయి. విద్యాబోధనకు సంబంధించిన గ్రంథాలుకూడా చాలా వున్నాయి. ఎప్పటికప్పుడు క్రొత్త గ్రంథాలు చేరుస్తుంటాము. మా కుటుంబంలోని వారంతా టెలివిజన్ చూడ్తుంటే చాలా ఉత్సాహపడుతుంటాము.

"మా యింట్లోని గ్రంథాలయంలో 1000కి పైగా పుస్తకాలున్నాయి అందులో పుష్కిన్ లెర్మాన్‌టోవ్ గోగోల్ టాల్‌స్టాయ్, చెకోవ్, తుర్గనేవ్, పెక్సోవ్, గోర్కీ, మయకోవ్‌స్కీ, షోలోఖోవ్, పాసిపియోరోవ్, కడయేవ్, ఒస్త్రోవ్‌స్కీ మొదలైన ప్రఖ్యాత సోవియట్ రచయితల గ్రంథాలన్నీ వున్నాయి ఇవిగాక షేక్స్‌పియర్ గ్రోథ్, పిలర్, హీనే, హ్యూగో, రవీంద్రనాథటాగూర్ జోలా లండన్ పెర్సాంకెజ్, బాల్జక్, మొపాసా, మార్క్‌ట్వైన్, జాల్స్‌వెర్స్ తదితర ప్రఖ్యాత విదేశ రచయితల రచనలు కూడా చాలా వున్నాయి. విద్యాబోధనకు సంబంధించిన గ్రంథాలుకూడా చాలా వున్నాయి. ఎప్పటికప్పుడు క్రొత్త గ్రంథాలు చేరుస్తుంటాము. మా కుటుంబంలోని వారంతా టెలివిజన్ చూడ్తుంటే చాలా ఉత్సాహపడుతుంటాము.

"గత సంవత్సరం వేసవిలో నేను విశ్రాంతి కేంద్రంలో వున్నాను. మామూలుగా 30 రూబుళ్ళు ఖర్చు అయ్యే నా వసతికి నేను 7 రూబుళ్ళు మాత్రం చెలించేదాన్ని" మిగతాది ఉపాధ్యాయుల కార్మిక సంఘం భరించేది వయనీర్ వేసవి శిబిరంలో మా పిలలిద్దరూగడిపారు. వారికి ఒక్కొక్కరికి 30 రూబుళ్ళు చెల్లించాల్సి వుండగా మేము చెరొక 9 రూబుళ్ళు మాత్రమే చెల్లించాము. మిగతాది కార్మికసంఘం చెల్లించింది ఇవిగాక సినిమాలు, నాటకాలు, కచేరీలు, మ్యూజియములు చూడడానికి నగరానికి వెళ్తుంటాము. మాస్కోలో సంగీత, నృత్య ప్రదర్శనాలు చూడడానికి మా ఉపాధ్యాయులలో సగం మందికి సీజను టిక్కెట్లు అమిందాయి"

గ్రామీణ ఉపాధ్యాయులు ప్రయోజనకరంగా కృషి చేయడానికి అవసరమైన వాతావరణం ఉందని యెడ్డోకియాస్తోల్యారోవా అన్నారు. యువకతరం అభివృద్ధికి వచ్చే విధంగా ఈ ఉపాధ్యాయులు తమ విజ్ఞానాన్ని, శక్తినంతా వినియోగించి కృషి చేస్తున్నారని వారు అన్నారు.

వ్యవసాయ విజ్ఞానము
జులైనెలకు సూచనలు

జులై నెల అనగానే వర్షమహోత్సవం జ్ఞాపకమొస్తుంది మనదేశంలో దేశవ్యాప్తంగా నిర్వహింపబడే ఉద్యమాలలో రైతులకు ముఖ్యంగా సంబంధించినది వనమహోత్సవం తొలకరి వానలకు ఉపోద్ఘాత తగ్గి, భూమిపై పచ్చని పచ్చిక మొలుస్తూ వుంటుంది చెట్టుపేసి పెంచడానికిది తగిన తరుణమని పచ్చిక, సేద్య దారులకు హెచ్చరిక చేస్తూ వుంటుంది వేడి చెట్లను, కూరగాయ మొక్కలను వేయవలసిన సమయమిది.

వరిపైరు

వరినాట్ల సమయమున వేయటకు యూరియా మంచి ఎరువు. ఇది తెలనిరంగులు గల పూటైన ఎరువు. అమోనియం సల్ఫేటులో కంటే ఇందులో రెండురెట్ల నత్రజని వున్నది కనుక దీనిని తక్కువ వేసినా చాలు ఇది నీటిలో పూర్తిగా కరిగి పోతుంది తేమను బాగా పీల్చుకుంటుంది భూమిలో వేసిన వారం రోజులలోనే మొక్కలకు అందుతుంది. దీనిని వేసినవెంటనే ఎక్కువనీరు పెట్టడం మంచిదికాదు పైగా నీరు తీసివేసిన తరువాత యూరియా వేయాలి. దీనిని వరిపైరుకు వరుసల మధ్య వేసి పీడతోగాని, కలువుతియు మనుషులచే తొక్కించిగాని మొక్కల వేళ్ళ దగ్గర నేలలోకి చొచ్చునటు చేయాలి. యూరియాను మొక్కలపై వేయకూడదు

తెరుళ్ళకు తట్టుకొనగలిగే వరి సంగడములను వేయని పక్షంలో కీటకనాశక ద్రవ్యములను వినియోగించి తెరుళ్ళను అరికట్టాలి. అగ్గితెరులువల్ల ఆకులపై మచ్చలు పడి యెండిపోతూవుంటే బోర్డో మిశ్రమమును వ్యవసాయశాఖ డిపోనుండి సంపాదించి పిచికారీ చెయ్యాలి.

కొన్నిచోట వరిమళ్ళలో నాచు విస్తారంగా పటడంకద్దు అటిచేలలో చేరు బొత్తిగా దిగవారి వంట తగ్గిపోతుంది దీనికి నాట్లుఅయిన తరువాత గురకాల్ అను మందును పిచికారీకొట్టితే నాచు వెంటనే తగ్గిపోతుంది ఇటీవల తంజావూరుజిల్లాలో వ్యవసాయ క్షేత్రంలో జరుపబడిన ప్రయోగములనుబట్టి వరిచేలకు ఎకరానికి 5000పౌనులపచ్చిరొట్ట తొక్కి దానిపై 30 పౌనుల ఫాస్ఫారిక్ ఆసిడ్ (అనగా సూపర్ ఫాస్ఫేటు) 30 పౌనుల నత్రజని (అమోనియం సల్ఫేటు) లభించవలసినటయితే ఎకరాకు దాదాపు 6000 పౌనుల వంట అవసరం వుండగలదని తెలియవచ్చింది

జొన్నచేల అరిష్టములు

తొలకరిని వేసిన జొన్నకు తరచు వారతెరులు వస్తుంటాయి ఇవి సరిగ మొక్కకు అకులు పాలిపోయి పాటిపై పసిమిదారి తిర్చుతుంది ఆ చారలనుబట్టి అకులు చీలిపోతాయి దీనికి వంట మార్చివేయే ఉత్తమ పద్ధతి మరొక పక్షశీతాలము లేదు

జొన్నపండిపుగుసు తీత అకులపై పోరలుగా పడి వాటి రసములను పీల్చివేయడంచేత అవి కాలిపోయి నట్టుకాయి ఇటిమొక్కలను పీకి వెయ్యాలి. ఈ పురుగును బి. హెచ్. సి 5 శాతం పొడి చల్లి నివారించవచ్చు

అకులకు రవిపిపురుగు విస్తారంగా పట్టితే అవి ఎర్రబడి చేను నిరసించి పోతూ వుంటుంది దీనికి గంధకపు పొడి ఒకవంతు, రోస్టు దుమ్ము నాలుగు వంతులు కలిపి చల్లాలి

లేతచేలకు నేలమిడుతలు హాని చేయవచ్చు. కిటిని పలలతో పట్టవచ్చు. లేదా బి హెచ్ సి 10 శాతం పొడిని ఎకరాకు 15-20 పౌనుల చొప్పున చల్లాలి.

కాండమును తొలుచువురుగు కన్పిస్తే ఎండిన్ ఒక పౌన్సు మందును నాలుగుగ్యాలనుల నీటిలో కలిపి చిమ్మాలి. ఎకరాకు ఒక పౌను మందు చాలు.

రాగిపైరు చీడపీడ

రాగినారు మళ్ళలోను, చేలో మొక్కలు నాటినతువాతను గులాబీ వర్ణపు పీకపురుగు కాండమును తొలుచుతున్నట్లయితే డి డి టి. 0.16 శాతం మందును కాండోవిట్‌తోకలిపి పిచికారీ చెయ్యాలి.

నారుమళ్ళలో తెల్లపీకపురుగు కాండపు క్రిందిభాగమును తొలుచుతూవుంటే మళ్ళలో చిన్నపుచోనులు పెట్టి అపురుగును చంపాలి

ఆకుతిను పురుగు, ముఖ్యంగా నారుమళ్ళలో ఆకులను కత్తిరిస్తూ వుంటుంది ఈ చీడను బి హెచ్.సి 10 శాతం గాని. డి డి టి 10 శాతం మందుపొడిని గాని చల్లి నివారించవచ్చు. ఎకరాకు 20 పౌనులు బి. హెచ్ సి పొడిచాలు

చెరుకు పైరుకు ఎరువు

చెరకు పైరుకు పొటాష్, భాస్వరము, నత్రజని కావాలి నత్రజనిని ఎకరాకు 100 150 పౌనులు పైరు కొంచెం పెరిగిన తరువాత వేయాలి అంతకంటే ఎక్కువ వేస్తే చెరుకు రసంలో తీపి తగుతుంది. అనత్రజనిని కూడా దపాలుగా వేయాలి మొదటి దోసు ఇచినరకే. వేసినంటాము రెండవ దోసు ఈ నెలలో వేయాలి ఏదైనా పైరు పెట్టిన 120 రోజుల వేయవచ్చు అంతకంటే ఆలస్యంగా వేస్తే చెరుకు తీపి తగ్గిపోతుంది. ఇందుకై అమోనియం సల్ఫేట్, చేరు సెనగ పిండి మిశ్రమంచేసి వేయాలి. నీటి వసతి తక్కువగా వుంటే ఎక్కువగా చేరు సెనగ పిండి తెలకపిండి వేయాలి నత్రజని పైర నీటి వసతి వున్నటయితే అమోనియం సల్ఫేటు వేయడం నుండిది వీటిని మొక్కల మొదట నాలుగైదు అంగుళముల లోతుగల గుంటలలో వేసి మట్టి కప్పాలి మొక్కల మొదళ్ళలో చల్లకూడదు.

మిరపనారు

మిరపనారు వేయడానికి దుక్కాలలో అమ్మే విత్తులు ఉపయోగించకూడదు, పోయిన సంవత్సరపు పంట నుండి జాగ్రత్త చేసిన కాయలనుండి తీసిన విత్తులను వాడాలి వాటిని మడిలో చల్లుటకు ముందు కొంచెం కిరసనాయిలుతో చెయ్యి తడిచేసుకొని విత్తులను చేతులతో బాగారాచాలి. ఇందువల మీమలు మడిలోవేసిన విత్తులను తినుకపోవు విత్తులను బూడిదలో కలిపి కూడా చల్లవచ్చు ఆ పిమ్మట మడిలో మటిని చేతితో సమంచేసి అరిచేతితో అదిమి జాగ్రత్తపోయేలా మడిపై ఈత ఆకులు పేర్చినీరు చల్లవచ్చు.

మిరపనారు మళ్ళలో నారుచచ్చిపోతూవుంటే ఒక శాతం బోర్డో మిశ్రమం, లేదా 1/2 శాతం పెరినాక్సు వాడాలి,

నారుకుళ్ళు తెగులువల చిన్న మొక్కలు వాడి చచ్చిపోతాయి ఇందుకు బోర్డో మిశ్రమం లేక పెరినాక్సు లేదా ఫంగీశావర్‌ను ఒక పౌను మందును 40 గ్యాలనుల నీటిలో కలిపి పిచికారీ చెయ్యాలి.

నారుమళ్ళలో తెల్లపీకపురుగు కాండపు క్రిందిభాగమును తొలుచుతూవుంటే మళ్ళలో విషపుచోనులు పెట్టి అపురుగును చంపాలి

ఆకుతిను పురుగు, ముఖ్యంగా నారుమళ్ళలో ఆకులను కత్తిరిస్తూ వుంటుంది ఈ చీడను బి హెచ్.సి 10 శాతం గాని. డి డి టి 10 శాతం మందుపొడిని గాని చల్లి నివారించవచ్చు. ఎకరాకు 20 పౌనులు బి. హెచ్ సి పొడిచాలు

వేరుసెనగ

వేరు సెనగ పైరుకు దుక్కిలోనే మిశ్రమ ఎరువులు వేయకపోయినట్లయితే విత్తిన మూడు నాలుగు వారాలలో ఆ ఎరువులు వేసి మటిని కుళ్ళగించాలి మిశ్రమ ఎరువులనగా అమోనియం సల్ఫేటు 50 పౌనులు, మూపర్ ఫాస్ఫేటు 112 పౌనులు, మూరియేట్ పొటాష్ 56 పౌనులు, వీటిని మెట్ట పైరులకు వేయునప్పుడు సరిపడునంత వర్షం కురిసే ప్రాంతాలలోనే వెయ్యాలి.

వర్షాలు వెనుకబడిన మెట్టపైరుకు తరచు పై పాటు చేస్తూ వుండాలి.

వేరుసెనగకు ఎర్రకంబళి పురుగు కన్పిస్తే బి హెచ్ సి 10 శాతం పొడి మందును ఎకరాకు 20 పౌనులు చలాలి.

ఆకు చుటపురుగుకు డి డి టి 5 శాతం పొడి చలాలి.

ఎర్రకంబళి పురుగులు పెద్దవి ఎక్కువ సమం కలిగినూ వుంటే ఒక పౌన్సు ఎండ్రిన్ ద్రావకమును 4 గ్యాలనుల నీళ్ళతో కలిపి చలాలి,

పేనుకు హెచ్ ఇ. టి.పి ద్రావణం ఒక పౌన్సును 6 గ్యాలనుల నీళ్ళతో కలిపి చలాలి.

ఆకుమచ్చ తెగులుకు ఒక శాతం బోర్డో మిశ్రమాన్ని స్ప్రేయర్‌తో పిచికారీ చేయ్యాలి.

పొగచేలకు ఎరువు

నలనలలో పొగ నాటు విళ్ళు కటుటకై జులైలో ఎకరానికి 100 బంత ఇనుక చేర్చడం మంచిది దీని వల్ల ముక్కుగుచ్చు త్వరగా వెళ్ళిపోయి నేల గాలి బోగకంటుంది అతరువాత ఎకరానికి 10 బస్తా సి 5 శాతం పొడి చల్లి నివారించవచ్చు

అకులకు రవిపిపురుగు విస్తారంగా పట్టితే అవి ఎర్రబడి చేను నిరసించి పోతూ వుంటుంది దీనికి గంధకపు పొడి ఒకవంతు, రోస్టు దుమ్ము నాలుగు వంతులు కలిపి చల్లాలి

లేతచేలకు నేలమిడుతలు హాని చేయవచ్చు. కిటిని పలలతో పట్టవచ్చు. లేదా బి హెచ్ సి 10 శాతం పొడిని ఎకరాకు 15-20 పౌనుల చొప్పున చల్లాలి.

కాండమును తొలుచువురుగు కన్పిస్తే ఎండిన్ ఒక పౌన్సు మందును నాలుగుగ్యాలనుల నీటిలో కలిపి చిమ్మాలి. ఎకరాకు ఒక పౌను మందు చాలు.

రాగిపైరు చీడపీడ

రాగినారు మళ్ళలోను, చేలో మొక్కలు నాటినతువాతను గులాబీ వర్ణపు పీకపురుగు కాండమును తొలుచుతున్నట్లయితే డి డి టి. 0.16 శాతం మందును కాండోవిట్‌తోకలిపి పిచికారీ చెయ్యాలి.

నారుమళ్ళలో తెల్లపీకపురుగు కాండపు క్రిందిభాగమును తొలుచుతూవుంటే మళ్ళలో విషపుచోనులు పెట్టి అపురుగును చంపాలి

ఆకుతిను పురుగు, ముఖ్యంగా నారుమళ్ళలో ఆకులను కత్తిరిస్తూ వుంటుంది ఈ చీడను బి హెచ్.సి 10 శాతం గాని. డి డి టి 10 శాతం మందుపొడిని గాని చల్లి నివారించవచ్చు